

# బ్రతుకే ఒక వ్యాపారం!

హనుమంతు అన్నం నాయుడు

ఖుర్దా రోడ్ డివిజన్‌లో అదో చిన్న రైల్వే స్టేషను. ఆ స్టేషను పేరు మందసా రోడ్. దానికి అధిపతి ఆనందరావు మాస్టారు. ఆనందరావు మాస్టారంటే తన కింద పనిచేసే స్టాఫ్ అంతా అభిమానిస్తారు. గౌరవమిచ్చి పుచ్చుకుంటారు.

లోకల్‌గా ఉన్న ఆ ఊరివాళ్లు కూడా ఎంతో విలువనిస్తారు. మచ్చ లేని మంచి మనిషి. మితభాషి. రూల్స్‌ని తు.చ. తప్పకుండా పాటించడంలో ఘనాపాఠి. తన సర్వీసులో ఇంతవరకూ ఒక్క చార్జిషీటునైనా తీసుకోలేదు. తన మనసులాగే ఎప్పుడూ స్వచ్ఛమైన మల్లెపూవులాంటి తెల్లటి యూనిఫారమ్ ధరిస్తాడు. తనెంత నీట్‌గా ఉంటాడో స్టేషను ఆవరణను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుతాడు.

దురదృష్టవశాత్తు నక్సలైట్ల కోపతాపాలకు ఈ స్టేషను రెండుసార్లు బలైంది! రెండోసారి డైనమేట్లతో పేల్చి స్టేషను కాల్చివేసినప్పుడు, తను ఎంతో శ్రమించి నీట్‌గా ఉంచుకున్న రికార్డులు సగం కాలి దర్శనమిస్తుంటే, బీటలువారి శిథిలమైన గోడలమధ్య తను అమితంగా అభిమానించే గాంధీగారి ఫొటో కింద పడి ఏడవలేక నవ్వుతుంటే, ఆ దృశ్యం చూసిన ఆనందరావు మాస్టారు చిన్నపిల్లాడిలా ఏడ్చేశారు! ఆ తరువాత అధికారుల సహకారంతో, పట్టుదలతో తిరిగి పక్కా బిల్డింగ్ కట్టించేవరకూ నిద్రపోలేదు.

ఎప్పటిలాగే ఆ రోజు కూడా డ్యూటీకి వచ్చి చిన్న మాస్టారి దగ్గర చార్జి తీసుకున్నారు.

వచ్చేపోయే రైళ్లకు లైన్ క్లియర్లు ఇస్తున్నారు కానీ, మనసు మనసులో లేదు. ఏదో తడబాటు! దానికి కారణం ఆ రోజు జూన్ ముప్పై! అదే ఆనందరావు మాస్టారు సర్వీసుకు చిట్టచివరి రోజు! అంటే జూలై ఫస్టుకు రిటైర్ అవుతారన్నమాట!

తన స్వంతవాళ్లకన్నా మిన్నగా అభిమానించే ఈ మనుషుల్ని - పరిసరాలను వదిలి వెళిపోతున్నాననే దిగులు ఒకపక్క! బంధవిముక్తి చెంది పంజరం విడిచిన పక్షిలా స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ తన సొంత గూటికి చేరుకోబోతున్నాననే ఆనందం మరోపక్క అతని విధి నిర్వహణకు ఆటంకంగా నిలిచాయి. తనతో తెచ్చుకున్న ఫ్లాస్కులోని వేడి కాఫీ తాగి కొంచెం స్థిమితపడ్డారు. 'రేపు నేను డ్యూటీకి రానక్కరలేదు. రేపటితో నాకు ఈ స్టేషనుకు సంబంధం లేదు!' అన్న భావన!

విశాఖపట్నానికి ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న పల్లెటూరు ఆనందరావు మాస్టారిది. డిగ్రీ పూర్తిచేసి రైల్వేలో స్టేషను మాస్టారిగా చేరిపోయారు. పెళ్లి చేసుకున్నాక పిల్లి పిల్లల్ని పట్టుకుని తిరిగినట్లు చాలా స్టేషన్లు తిరిగారు. విధివశాత్తు పెళ్లి చేసుకున్నాక పదేళ్లవరకు ఆయనకు పిల్లలు కలగలేదు. ఆ తరువాత నాన్‌స్టాప్‌గా వరుసగా నలుగుర్ని కనేశారు. ఇద్దరు మగపిల్లలు - ఇద్దరు ఆడపిల్లలు. పిల్లలు పెద్దవాళ్లవుతుంటే తను ఉంటున్న రోడ్‌సైడు స్టేషనులో చదువులు సక్రమంగా సాగవని విశాఖపట్నంలో ఇల్లు అద్దెకు తీసుకుని భార్యాపిల్లల్ని పెట్టి పిల్లల్ని చదివించారు. మొదట్లో వారానికొకసారి రెస్టురోజున విశాఖ వెళ్లి వస్తుండేవారు. రానురాను నెలకోసారి ఫస్టుకు జీతం తీసుకుని వెళ్లేవారు. అప్పటినుంచీ స్వయంపాకానికి, ఒంటరి జీవితానికి అలవాటు పడిపోయారు. ఒక్కొక్కప్పుడు ఒంటి జీవితం దుర్భరమనిపించినా, పిల్లలకోసం - వాళ్ల బంగారు భవిష్యత్తు కోసం ఆ మాత్రం త్యాగం చేయడం తండ్రిగా తన బాధ్యత అని సరిపెట్టుకునేవారు. ఆ తరువాత కొన్నాళ్లకు హౌసింగు లోను పెట్టి గాజువాకలో ఇల్లు కట్టుకున్నారు.

● ● ●

ఆనందరావు మాస్టారు రిటైర్ అయి సరిగ్గా నెల కావస్తోంది. పెద్దబ్బాయికి విశాఖలోనే ఆంధ్రాబాంకులో ఉద్యోగం వచ్చింది. రెండోవాడు బి.కాం. మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పెద్దమ్మాయి బి.ఏ. పూర్తిచేసి ఇంట్లోనే ఉంటోంది. సంబంధాలు చూస్తున్నారు గానీ ఏ ఒక్కటీ కుదరటంలేదు. రెండో అమ్మాయి ఈ ఏడే టెన్త్ క్లాసుకు వచ్చింది.

ఆనందరావు మాస్టారు తెల్లవారే లేచి కాఫీ తాగి అలా మార్కెట్టుకు నడిచి వెళ్లి కూరగాయలు తెస్తుంటారు. స్నానం చేసి భోంచేసి చిన్న కునుకు తీస్తారు. సాయంకాలం అలా వీధిలోకి వెళ్లి తిరిగి వస్తుంటారు. ఎక్కువగా వరండాలో ఈజీ ఛెయిర్ వేసుకుని అలా వచ్చిపోయే జనాల్ని చూస్తూ కాలక్షేపం చేస్తుంటారు.

ఇంతవరకు తను నెలకొకసారి వచ్చి వెళ్లినప్పుడు తన కుటుంబ సభ్యులు చూపే ఆప్యాయత, ప్రేమలకు, ఇప్పుడు వారు చేతల్లో కనబరుస్తున్న ఆచరణకు కొంచెం తేడా గమనించారు. ఒకరోజు సాయంత్రం వరండాలో కూర్చుని మంచినీళ్లు తెమ్మని పెద్దమ్మాయికి కేక వేశారు.

"ఒసే శాంతీ! నాన్నగారు మంచినీళ్లడుగుతున్నారు తీసుకెళ్లి ఇవ్వు!" అని ఆమె చెల్లెలికి పురమాయించింది.

"నేను నోట్సు రాస్తున్నాను. నువ్వే ఇవ్వు!" చెల్లెలు జవాబు. ఆ తరువాత అరగంటకు భార్య మంచినీళ్లు ఇచ్చింది.

ఇంకో రోజు రాత్రి ఎనిమిది గంటలకు చిన్నకొడుకు ఎక్కడెక్కడో తిరిగి వస్తుంటే వరండాలో కూర్చున్న ఆనందరావు మాస్టారు కొడుకుని నిలదీశాడు "ఇంతవరకూ ఎక్కడ తిరుగుతున్నావురా! చదువుకునే టైములో ఈ తిరుగుళ్లేమిటి?" కసిరినట్టుగానే అడిగారు.

"నేనేం తిరగట్లేదు! మా ఫ్రెండింటికి వెళ్లి వస్తున్నాను!" కాస్త నిర్లక్ష్యంగానే జవాబు చెప్పి ఇంట్లోకి వెళ్లిపోయాడు వాడు.

తానొక దగ్గర, పిల్లలొక దగ్గర ఉండి పిల్లలకు క్రమశిక్షణ కొరవడినందుకు జీవితంలో తాను పెద్ద పొరపాటు చేశానేమోనని మొదటిసారి బాధపడ్డారు ఆనందరావు మాస్టారు.

ఆ రోజు రాత్రి ఈ విషయాన్నే భార్యతో ప్రస్తావిస్తే "పోనిద్దురూ! పిల్లలు! వాళ్ల మాటలు పట్టించుకుంటారెందుకు? లేని పోని ఆలోచనల్తో అనవసరంగా బి.పి. పెంచుకోకండి! పడుకోండి!" అంటూ ఈజీగా తీసిపారేసింది భార్యామణి. అవును, ఈమె కూడా వాళ్లతోనే కదా ఇన్నాళ్లు సహవాసం చేసింది! ఎందుకో అంతరాంతరాల్లో 'ఒంటరివాణ్ణి' అన్న ఫీలింగు మొట్టమొదటిసారిగా ఆయన మనసులో చోటు చేసుకుంది.

## అంతవరకే!

మనసులో మాట బయటకు అనేసే తత్త్వం సాక్షిది. అసలు దాచుకోదు. 'స్నేహితులు' చిత్రం తన కెరీర్‌లో ఓ మంచి చిత్రం అనీ, అందులో పాత్ర తనకు బాగా నచ్చిన పాత్ర అనీ చెబుతూ, " 'స్నేహితులు' చిత్రంలో నా పాత్ర అవార్డు కమిటీ దృష్టిలో పడకపోవడం నిజంగా దురదృష్టకరం"అని వాపోయింది. "అసలు అవార్డులు రివార్డులు ఎలా ఇస్తారో ఆ భగవంతుడికే తెలియాలి." ఇటీవల 'సీతా రామరాజు', 'యమజాతకుడు' చిత్రాల ప్రస్తావన వచ్చినప్పుడు 'నేను 'సీతారామరాజు' చిత్రంలో పాత్ర కొంతవరకు తృప్తి చెందాను కానీ, 'యమజాతకుడు' చిత్రంలో కథ గానీ, నా పాత్ర కానీ కన్ఫ్యూజన్‌గా అనిపించింది. ఏ పాత్ర ఎప్పుడు ఎందుకు వస్తోందో, ఎందుకు వెళ్లిపోతుందో తెలియని అయోమయ స్థితి. ఈ విషయంలో నేను ఎవరినీ తప్పుపట్టడం లేదు. ఫాస్ట్ సాఫ్ట్ సినిమాలుకూడా ఫాస్ట్ ఫార్వర్డ్ అయిపోతున్నాయి. మనం చేయగలిగిందొక్కటే...మంచి సంస్థలో, మంచి డ్రెస్ సెలెక్ట్ చేసుకోవడం! అంతవరకే! అటుపైన ఎలా జరగవలసింది అలా జరుగుతంది!" అంది సాక్షి.

-ఐ.ఆర్.



# తపాలాబిళ్లల కథలు




## కొలిచే చేతులు!

మతానికి సరిహద్దులుండవనడానికి కెనడా దేశం 1966 క్రిస్టమస్‌కి ప్రచురించిన 'ప్రేయింగ్ హాండ్స్' తపాలాబిళ్ల. జర్మన్ దేశానికి చెందిన ఒరిజినల్ పెయింటింగ్‌కి ఓ ఆస్ట్రియా దేశపు విద్యార్థి చిత్రించిన కాపీచిత్రం ఇది. ఈ ప్రేయింగ్ హాండ్స్ పెయింటింగ్ వెనక ఓ విచిత్రమైన కథ ఉంది.

ఆల్బర్ట్ డ్యూరర్ జర్మనీకి చెందిన గొప్ప చిత్రకారులలో ఒకడు. వెనీషియన్ ఉమన్, పోర్ట్రయిట్ ఆఫ్ ఏ యంగ్ మాన్‌లాంటి అతని చిత్రాలు అంతర్జాతీయ ఖ్యాతినార్జించాయి.

జర్మనీలోని న్యూరెంబర్గ్‌లో 1471లో ఓ కంసాలికి పుట్టిన 18మంది పిల్లలలో ఆల్బర్ట్ డ్యూరర్ ఒకడు. తండ్రి వృత్తిమీద ఇతనికి శ్రద్ధ లేదు. ఎప్పుడూ బొమ్మలు గీస్తుండేవాడు. ఇతను గీసిన 'వర్జిన్ మేరీ' బొమ్మ చూశాక తండ్రికి కొడుకు పెయింటింగ్‌లో షైన్ అవుతాడనిపించి, ఓ చిత్రకారుడు దగ్గరకి శిక్షణకి పంపించాడు. అయిదేళ్లు గడిచాయి. అక్కడ డ్యూరర్‌కి పెయింటింగ్ నేర్చుకోడానికి వచ్చిన ఇంకో చిత్రకారుడితో స్నేహం కుదిరింది.

బహు సంతానవంతుడైన డ్యూరర్ తండ్రి ఇంక కొడుకుని పోషించలేనిస్థితికి చేరుకున్నాడు. దాంతో డ్యూరర్, అతని మిత్రుడు కలిసి ఓ స్టూడియో అద్దెకు తీసుకుని పెయింటర్‌లుగా జీవనం వెళ్లబోసుకోవా లనుకున్నారుకానీ అది సాధ్యం కాలేదు.

డ్యూరర్ తన మిత్రుడికన్నా మంచి చిత్రకారుడే అయినా, అతనింకా నేర్చుకోవాల్సింది చాలా ఉందని తేలింది. అందుచేత డ్యూరర్ స్నేహితుడు ఓ కంసాలి దగ్గర సహాయకుడిగా చేరి సంపాదించి స్నేహితుడిని పోషిస్తూంటే, డ్యూరర్ చిత్రలేఖనం నేర్చుకోవాలని; డ్యూరర్ సంపాదించడం సాగించాక అతని మిత్రుడు డ్యూరర్ ఆర్థిక సహాయంతో తిరిగి చిత్రలేఖనం నేర్చుకోవాలని నిర్ణయించుకున్నారు.

ఆర్థికబాధలు లేక డ్యూరర్ చిత్రలేఖనం నేర్చుకున్నాడు మిత్రుడి ఆర్థిక సహాయంతో. డ్యూరర్ పెయింటింగ్స్ వేసి డబ్బు ఆర్జించడం ప్రారంభించాక అతని మిత్రుడు పెయింటింగ్ నేర్చుకోవడానికి క్లాసుకి వెళ్లాడుకానీ, ట్రాజెడీ - కంసాలి దగ్గర పనిచేయడంతో వేళ్లల్లో పటుత్వం కోల్పోయాడు. బ్రష్ కూడా పట్టుకోలేకపోయాడు.

ఓ రోజు డ్యూరర్ స్టూడియోలోకి వచ్చినప్పుడు అతని మిత్రుడు మోకాళ్లమీద కూర్చుని రెండు చేతులూ నమస్కరించి దేవుడ్ని ప్రార్థిస్తూండటం గమనించాడు. అది డ్యూరర్‌కి ఇన్‌స్పిరేషన్ అయింది. మిత్రుడ్ని కదలవద్దని ఆ దృశ్యాన్ని స్కెచ్‌గా గీసుకున్నాడు. తర్వాత వర్జిన్ మేరీ ముందు ఓ అపోస్టల్ దణ్ణం పెట్టి కొలుస్తున్న చిత్రాన్ని ఆ స్కెచ్ ఆధారంగా గీశాడు. ఆ చిత్రం ఓ చర్చికి అమ్మాడు డ్యూరర్. ఆచిత్రం ఓ గ్రామంలోని చిన్న చర్చిలో వందేళ్లపాటు ఉంది. తర్వాత వియన్నా నగరంలోని ఆల్‌బర్టైన్ మ్యూజియంవాళ్లు దాని ప్రతిభను గుర్తించి కొన్నారు.

ఆస్ట్రియాకి చెందిన ఓ ఆర్ట్ స్టూడెంట్‌ని ఆ ప్రేయింగ్ హాండ్స్ ఆకర్షించడంతో కేవలం వాటినే కాపీచేసి గీశాడు. బండపనులవల్ల పాడైన చేతివేళ్లున్న ఆ చేతులు ఆకర్షణీయంగా వచ్చాయి. ఆవిధంగా ప్రేయింగ్ హాండ్స్ వెనక కథ, ఆ చిత్రంతోపాటు పాపులర్ అయింది. అయితే డ్యూరర్‌కి సహాయం చేసిన అతని మిత్రుడి పేరు మాత్రం మరుగునే ఉండిపోయింది.

-డి. పద్మజ

ఒకరోజు రాత్రి పదిగంటలకు ఆయన బాత్‌రూమ్‌కు వెళ్తుంటే పక్క గదిలోంచి మాటలు వినిపించాయి. క్షణం ఆగి విన్నారు "వయసు పెరుగుతున్నకొద్దీ నాన్నగారికి చాదస్తం ఎక్కువవుతోంది! అదీగాక పనీపాటు లేకుండా తీరిగ్గా కూర్చోవటం కూడా ఆయన ఆరోగ్యానికి అంత మంచిది కాదమ్మా! అందులో ఈ వయస్సులో మరీనూ!" పెద్ద కొడుకు తల్లితో చెబుతున్నాడు.

"ఒంటరి జీవితానికి అలవాటు పడిపోయారు. ఇంట్లో నలుగురితో కలిసి మెలిసి తిరగటం ఆయనకు చికాకు వేస్తోంది. కొన్నాళ్లకు ఆయనే సర్దుకుంటారులేరా!" కొడుక్కి నచ్చచెబుతోంది తల్లి.

"అది కాదమ్మా! నేనేది మా బాంకు కస్టమర్ తెలిసిన ఒకాయన ఉన్నాడు. పెద్ద కాంట్రాక్టరు. నిన్న మాటల సందర్భంలో అన్నాడు - తనకు ఎకౌంట్స్ లావాదేవీలు చూడటానికి ఒక మనిషి కావాలట! నెలకు వెయ్యి రూపాయలు ఇస్తాడట! నువ్వు నాన్నగారితో చెప్పి ఒప్పిస్తే ఏదో వేణ్నీళ్లకి చన్నీళ్లలా ఉంటుంది. ఆయనకు ఊసుపోతుంది. ఏమంటావ్?" అడిగాడు తల్లిని.

"బాగానే ఉంది! ఊరికే కూర్చుంటే ఏమొస్తుంది? ఇన్నాళ్లలా నెలనెలా జీతం ఎలానూ లేదు. ఆ వచ్చే పెన్షన్ ఈ రోజుల్లో ఏం సరిపోతుంది? వెయ్యి రూపాయలంటే మాటలా! కనీసం నెలవారీ కూర ఖర్చు అయినా తీరుతుంది కదా! అడిగి చూస్తాను!" తల్లి చెబుతుంది. మరి అక్కడ నిలబడబుద్ధి కాలేదు. అచేతనంగా తన గదిలోకి వచ్చేశారు. లైటార్పేసి పడుకున్నారుగానీ నిద్రపట్టడంలేదు. తెరలు తెరలుగా వస్తున్న ఆలోచనలు ఎద అంచుల్నీ మీటి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

'ఇదేనా నేను నిర్మించుకున్న సుందర నందన వనం! ఇదేనా నేను కలలుగన్న అందాల బృందావనం! కొవ్వొత్తిలా కరిగిపోతూ అనుభవించే వయసులో సర్వసుఖాలను పరిత్యజించి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేశానని మురిసిపోయానే! ఇదేనా ఆ పసిడిబాట! భార్యాబిడ్డల దృష్టిలో నేనొక పని చేసే యంత్రాన్ని ఈ యంత్రానికి విశ్రాంతి లేదు! విరామం లేదు! రైలు ఇంజనూ అలా నిరంతరం తిరగవలసిందే! అలా తిరిగి తిరిగి అలసి సొలసి అరిగి అరిగి ఆగిపోతే అవతల పారేస్తారు. అంతే!' అలా ఆలోచిస్తూ చాలాసేపటికి మగతగా నిద్రలోకి జారుకున్నారు.

● ● ●

ఆనందరావు మాస్టారు మళ్లీ ఉద్యోగంలో జాయినయ్యారు. భార్యాపిల్లలు వీధిగుమ్మం వరకు వచ్చి ఆనందంగా సాగనంపారు. పెద్దకొడుకు ముందు నడుస్తుంటే అమ్మవారికి బలివ్వడానికి తీసుకెళ్తున్న మేకలా తల వంచుకుని వెనక నడుస్తున్నారు ఆనందరావు మాస్టారు. వెళ్తూ వెళ్తూ వీధి మలుపు తిరిగినప్పుడు భార్యాబిడ్డలకేసి తలెత్తి ఒక్కసారి వెనక్కి చూశారు. ఆ చూపులోని భావాలు చదవడానికి, డబ్బుతో ముడిపడ్డ సామాన్య మానవులకి అంత తీరికెక్కడిది? ■